ANDHRA PRADESH

PYQP

2024



QUESTION PAPER

@aglasem.com

105

03T

Total No. of Printed Pages : 7

Question Booklet Sl. No.
1746307

TELUGU, Paper – I

(First Language)

(Composite Course)

68

సమయం : 3 గంటలు 15 నిమిషాలు

గరిష్ఠ మార్కులు : 70

సూచనలు :

1) విద్యార్థులు అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.

2) ప్రశ్న పత్రాన్ని చదువుకోవడానికి **15** నిమిషాలు సమయం ; సమాధానాలు వ్రాయడానికి **3** గంటల సమయం కేటాయింపబడింది.

3) భాషాంశాలకు సంబంధించిన **అతి లఘు** సమాధాన ప్రశ్నలకు, **బహుళైచ్ఛిక** ప్రశ్నలకు మరియు **సాంతవాక్యములకు** సంబంధించిన జవాబులను **ప్రధాన సమాధాన పత్రంలోనే** (Main Answer book) రాయాలి.

4) భాషాంశాలకు సంబంధించిన జవాబులను **ఒకేచోట**, వరుసక్రమంలో రాయాలి.

5) సమాధానములన్నీ **స్పష్టముగా, సరళ వ్యావహారిక** భాషలోనూ ఉండేటట్లుగా రాయాలి.

I. భాషాంశాలు : [పదజాలం – వ్యాకరణాంశాలు] **(12 మార్కులు)**

1) కింది **అతి లఘు** ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులను రాయండి. **(8×1=8 మార్కులు)**

అ) ఇంటిలోని మర్మమును ఇతరులకు తెలుపరాదు.
(గీత గీసిన పదానికి అర్థము రాయండి)

అ) దశరథుని కుమారుడు. అనే వ్యుత్పత్త్యర్థంగల పదం రాయండి.

schools.aglasem.com
Scanned with OKEN Scanner
aglasem.com

ఇ) పున్నమి చంద్రుడు ప్రకాశవంతంగా కనిపిస్తాడు.

(గీత గీసిన పదానికి **రెండు పర్యాయపదాలు** రాయండి)

ఈ) చదువు నేర్పిన గురువును గౌరవించాలి.

(గీత గీసిన పదానికి **రెండు నానార్థములు** రాయండి)

ఉ) అందరూ తప్పక విజ్ఞానం పొందాలి.

(గీత గీసిన పదానికి **వికృతి** పదం రాయండి)

ఊ) గుడిలో ఉత్సవాలు జరుగుతున్నాయి. ఒక భక్తురాలు భక్తితో గుడికి వచ్చింది. దేవుని దర్శించుకున్నది బంధువులను కలుసుకున్నది. ఆనందంతో తిరిగి వెళ్ళింది. ఈ వాక్యాలలోని రుగాగమ సంధి పదాన్ని గుర్తించి రాయండి.

ఋ) భారతదేశంలో స్త్రీ పురుషులకు సమాన హక్కులున్నాయి.

(గీత గీసిన పదానికి **సమానం** పేరు రాయండి)

ఋూ) పేదలకు దానం చేస్తే పుణ్యం కలుగుతుంది.

(ఇది ఏ రకమైన **సంశ్లిష్ట** వాక్యము)

2) కింది **బహుళైచ్ఛిక** ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి, సరియైన సమాధానమును సూచించే పదాన్ని రాయండి. **(2×1=2 మార్కులు)**

అ) మానవా ! నీ ప్రయత్నం మానవా ? (ఇందులోని అలంకారాన్ని గుర్తించండి)

A) యమకాలంకారం

B) రూపకాలంకారం

C) స్వభావోక్తి అలంకారం

schools.aglasem.com
Scanned with OKEN Scanner
aglasem.com

ఆ) "పట్టుగ" – ఇది ఏ గణము ?

A) 'జ' గణము

B) 'భ' గణము

C) 'ర' గణము

3) కింది పదాలను ఉపయోగించి **అర్థవంతములైన** వాక్యాలు రాయండి. **(2×1=2 మార్కులు)**

అ) కనువిప్పు

ఆ) కష్టఫలం

II. అవగాహన – ప్రతిస్పందన. **(20 మార్కులు)**

4) కింది పద్యాలలో **ఒక** పద్యానికి ప్రతిపదార్థము రాయండి. **(1×5=5 మార్కులు)**

సురుచిరతారకాకుసుమశోభి నభోంగణ భూమిఁ గాల మ
స్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపఁగ నిశాసతి కెత్తిన క్రొత్తతోఁపుఁ బెం
దెర యన నొప్పె సాంధ్యనవదీధితి పశ్చిమదిక్తటంబునన్.

(లేదా)

"ఆ యేమీ ? యొక రాణీవాసమును బుణ్యావాసమున్ దెచ్చినా
వా? యే హైందవుఁడైన నీ గతి నమర్యాదన్ ప్రవర్తించునే ?
మా యాజ్ఞన్ గనునింపవో ? జయ మదోన్మాదంబునన్ రేఁగి, నీ
యాయు స్సూత్రము లీవ త్రుంచుకొనెదో ? యౌద్ధత్యమొర్వన్ జుమీ"

schools.aglasem.com

Scanned with OKEN Scanner

aglasem.com

5) కింది అవరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **(5×1=5 మార్కులు)**

తలనుండు విషము ఫణికిని
వెలయంగా తోక నుండు వృశ్చికమునకున్
తలతోకయనక యుండును
ఖలునకు నిలువెల్ల విషముగదరా సుమతీ !

ప్రశ్నలు :

అ) ఫణికి విషం ఎక్కడ ఉంటుంది ?

ఆ) తోకలో విషం దేనికి ఉంటుంది ?

ఇ) ఖలునకు విషం ఎక్కడ ఉంటుంది ?

ఈ) ఈ పద్యం ఏ శతకములోనిది ?

ఉ) ఈ పద్యానికి మకుటం ఏది ?

6) కింది అవరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **(5×1=5 మార్కులు)**

శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఆంధ్రదేశం సుసంపన్నమైంది. రాయల కాలం తెలుగు భాషకు స్వర్ణ యుగం. "ఆంధ్ర భోజుడు" అని రాయలు కీర్తిపొందాడు. అయన స్వయంగా కవి. రాయలు రచించిన "ఆముక్తమాల్యద" గొప్ప కావ్యం. ఈ గ్రంథానికి "విష్ణుచిత్తీయము" అనే మరోపేరు ఉంది. రాయలు అష్టదిగ్గజకవులను పోషించాడు. "దేశ భాషలందు తెలుగు లెస్స" అని చాటి చెప్పాడు. అష్టదిగ్గజకవులలో అల్లసాని పెద్దన ప్రసిద్ధుడు. అయనకు "ఆంధ్ర కవితా పితామహుడు" అనే బిరుదు ఉంది. వికటకవిగా ప్రసిద్ధి చెందిన తెనాలి రామకృష్ణుడు "పాండురంగ మహాత్మ్యం" అనే గొప్ప కావ్యం రచించారు.

schools.aglasem.com
Scanned with OKEN Scanner
aglasem.com

ప్రశ్నలు :

అ) శ్రీకృష్ణదేవరాయలు ఏ విధంగా కీర్తి పొందాడు ?

ఆ) "ఆముక్తమాల్యద" అనే గ్రంథానికి గల మరొక పేరు ఏది ?

ఇ) రాయలు తెలుగు భాష గొప్పదనాన్ని గురించి ఏమని చెప్పాడు ?

ఈ) పెద్దనకు గల బిరుదు ఏది ?

ఉ) తెనాలి రామకృష్ణుడు రచించిన గ్రంథం ఏది ?

7) కింది వాక్యాలను చదవండి. కథానుగుణంగా ఆ వాక్యాలు **ఏ కాండకు** సంబంధించినవో గుర్తించి, ఆ కాండల పేర్లు రాయండి. **(5×1=5 మార్కులు)**

అ) అగస్త్యుడు యుద్ధ భూమిలో శ్రీరామునికి ఆదిత్యహృదయం ఉపదేశించాడు.

ఆ) కిష్కింధలో వాలి సుగ్రీవుల పోరు భీకరంగా సాగుతున్నది.

ఇ) రావణుడు అరణ్యంలో ఉన్న సీతను అపహరించాలనుకున్నాడు.

ఈ) అయోధ్యలో కైక కోరిన రెండు వరాలు విని దశరథుడు క్రుంగిపోయాడు.

ఉ) బ్రహ్మ ఆదేశానుసారం వాల్మీకి రామాయణ రచనకు శ్రీకారం చుట్టాడు.

schools.aglasem.com

Scanned with OKEN Scanner

aglasem.com

(38 మార్కులు)

III. వ్యక్తీకరణ – సృజనాత్మకత.

అ) కింది ప్రశ్నలకు **నాలుగు** లేదా **ఐదు** వాక్యాలు **మించకుండా** లఘు సమాధానాలు రాయండి. **(9×2=18 మార్కులు)**

8) "భిక్ష" పాఠ్యభాగం రచించిన శ్రీనాథుని గురించి రాయండి.

9) "శతకం" అనే ప్రక్రియను గురించి రాయండి.

10) "గోరంతదీపాలు" పాఠ్యభాగ రచయిత పులికంటి కృష్ణా రెడ్డిగారి గురించి రాయండి.

11) "పీఠిక" అనే ప్రక్రియను గురించి రాయండి.

12) "పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నవి" దీనిని గురించి వివరించండి.

13) "ప్రతివాళ్ళు ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్ని" అని స్త్రీల గురించి రచయిత్రులు ఎందుకు పేర్కొన్నారు ?

14) "రాముని" పాత్ర స్వభావాన్ని వివరించండి.

15) "సీతను అప్పగించడమే అన్ని విధాలుగా మంచిది" అని విభీషణుడు రావణునితో పలికిన మాటలను బట్టి మీరేమి గ్రహించారు ?

16) తాటక ఎవరు ? ఆమెను రాముడు సంహరించిన విధానము వివరించండి.

ఆ) కింది ప్రశ్నలకు **పది** వాక్యములు మించకుండా వ్యాసరూప సమాధానాలు రాయండి. **(4×5=20 మార్కులు)**

17) "మాణిక్యవీణ" పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

(లేదా)

"మాతృభావన" పాఠం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

1746307 1746307 1746307 1746307 1746307 1746307 1746307 1746307 1746307 1746307
schools.aglasem.com
Scanned with OKEN Scanner
aglasem.com

18) శిశువుల పెంపకంలో పక్షులకు మానవులకు మధ్యగల సామ్యాలను రాయండి.

(లేదా)

"పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు" దీన్ని సమర్థిస్తూ రాయండి. 5

19) హనుమంతుడు లంకలో సీతాదేవిని వెదికిన విధానాన్ని వివరించండి. (సీతాన్వేషణ వృత్తాంతం)

(లేదా)

వాల్మీకి మహర్షి రామాయణ రచనకు పూనుకున్న విధానాన్ని వివరించండి. 4

20) "కోపం తగ్గించుకోవడం మంచిది" అనే విషయాన్ని తెలుపుతూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

మీ పాఠశాలకు విచ్చేసిన "శతక కవి"ని ఇంటర్వ్యూ చేయడానికి అవసరమైన ప్రశ్నల జాబితా రూపొందించండి. 4

---

schools.aglasem.com
AglaSem Earn while Learn Program. Send your papers and get paid.
Contact: support@aglasem.com
Scanned with OKEN Scanner
aglasem.com

QUESTION PAPERS

GET PREVIOUS YEAR QUESTION PAPERS FOR ALL CLASSES FOR CBSE, ISCSE, ISC AND ALL ALL STATE BOARDS HERE AT AGLASEM.COM

BOARD WISE

- Andhra Pradesh Board Question Papers
- Assam Board Question Papers
- Bihar Board Question Papers
- Chhattisgarh Board Question Papers
- Goa Board Question Papers
- Gujarat Board Question Papers
- Haryana Board Question Papers
- Himachal Pradesh Board Question Papers
- J&K State Board Question Papers
- Jharkhand Board Question Papers
- Karnataka Board Question Papers
- Kerala Board Question Papers
- Madhya Pradesh Board Question Papers
- Maharashtra State Board Question Papers
- Manipur Board Question Papers
- Meghalaya Board Question Papers
- Mizoram Board Question Papers
- Nagaland Board Question Papers
- Orissa Board Question Papers
- Punjab Board Question Papers
- Rajasthan Board Question Papers
- Tamil Nadu Board Question Papers
- Telangana State Board Question Papers
- Tripura Board Question Papers
- Uttarakhand Board Question Papers
- Uttar Pradesh (UP) Board Question Papers
- West Bengal (WB) Board Question Papers